వైకుంఠం.. వైభోగం

భక్తులతో కిటకిటలాడిన వైష్ణవాలయాలు


సీతారామచంద్రస్వామివారి దర్శనం


స్వామివారిని దర్శించుకున్న భక్తజన సందోహం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా పలు ఆలయాలు భక్తులతో కోలాహలంగా మారాయి. ఉదయం నుంచే భక్తులు ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. శ్రీ మహావిష్ణువుకు పలు పూజాధికాలు నిర్వహించారు. మహావిష్ణువు దర్శనంతో కటాక్షం కలుగుతుందన్నారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

◆ బాలాజీనగర్‌లోని శ్రీసంజీవని హనుమాన్ దేవాలయంలో సీతారామచంద్రస్వాముల అభిషేకం అనంతరం బాలాజీనగర్ పురవీధుల్లో ఊరేగింపు జరిగింది. ఉత్తరద్వారం నుంచి భక్తులు మొక్కులను తీర్చుకున్నారు.

భాగ్యనగర్‌కాలనీ: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలోని పలు వైష్ణవ దేవాలయాలు భక్తులతో కిక్కిరిసాయి ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరి ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకున్నారు.

◆ సీఎం రేవంత్‌రెడ్డి కుమార్తె నైమిషారెడ్డి, సత్యనారాయణరెడ్డి దంపతులు తులసివనంలోని శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వదే పండితులచే ఆశీర్వాదం తీసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భవ్యాస్ అధినేత ఆనంద్ ప్రసాద్, పట్టభద్రుల రాష్ట్ర జేఏసీ గౌరవ అధ్యక్షుడు పాండురంగారావు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వివేకానందనగర్‌లో...

ఆల్విన్‌కాలనీ: ముక్కోటి ఏకాదశి సందర్భంగా వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్తర ద్వారం గుండా సాక్షాత్తు మహావిష్ణువును దర్శిస్తే మోక్షం కలుగుతుందని తెలిపారు. శ్రీమహావిష్ణువు అనుగ్రహం భక్తులందరికీ కలగాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు.

అల్లాపూర్, మూసాపేట డివిజన్‌లో...

మోతీనగర్: అల్లాపూర్, మూసాపేట డివిజన్లలోని వేంకటేశ్వరస్వామి దేవాలయాలతో పాటు పలు దేవాలయాల్లో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఉత్తర ఏకాదశి ద్వార దర్శన వేడుకలను ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం ఉదయం నుంచే శ్రీవారి దర్శనానికి భక్తులు తరలి వచ్చారు. అల్లాపూర్ డివిజన్ వివేకానందనగర్, పర్వత్‌నగర్‌లోని శివాలయం మూసాపేట డివిజన్‌లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనం కనుల పండువగా నిర్వహించారు. ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయంలో చైర్మన్ వీఎస్‌వీ సత్యనారాయణతో పాటు కార్యనిర్వాహణాధికారి జీఏకే కృష్ణ పర్యవేక్షణలో వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యనిర్వాహణాధికారి గుమ్మడిదల సుధాకర్ కుటుంబ సభ్యులతో వచ్చి శ్రీవారిని దర్శించుకున్నారు.


తులసివనంలో వేద పండితుల ఆశీర్వాదం తీసుకుంటున్న సీఎం కుమార్తె నైమిషాసత్యనారాయణరెడ్డి దంపతులు


గుమ్మడిదల సుధాకర్ కుటుంబసభ్యులు, వీఎస్‌వీ సత్యనారాయణ తదితరులు


భరత్‌నగర్‌కాలనీలో స్వామివారిని దర్శించుకున్న తూము శ్రావణ్‌కుమార్

ఓల్డ్ బోయిన్‌పల్లి: భక్తి శ్రద్ధలతో ప్రజలు వైకుంఠ ఏకాదశిని ఘనంగా నిర్వహించుకున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర ఆలయాలను సందర్శించి స్వామి వారికి మొక్కులు తీర్చుకుని ప్రజలు భక్తి పారవశ్యంలో మునిగి పోయారు.ఆయా ప్రాంతాల్లో దేవాలయాలు భక్తులతో నిండిపోయాయి. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం, స్వర్ణధామనగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి ఉత్తర ద్వార ప్రవేశం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. స్థానికులతో పాటు స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, నాయకులు కర్రె జంగయ్య, శ్రీనివాస్‌గుప్తా, బుర్రి యాదగిరి స్వామివారిని దర్శించుకున్నారు.


స్వామివారిని దర్శించుకున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ప్రజావాణితో సమస్యల పరిష్కారం


కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ అధికారులు

కూకట్‌పల్లి: ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సైబర్ సిటీ సర్కిల్, కొండాపూర్ డివిజన్, బాలాజీనగర్ సెక్షన్‌లో కైత్లాపూర్ విలేజ్, రాఘవేంద్రబస్తీలో శనివారం రంగారెడ్డి జోన్ సీజీఎం ఆనంద్, కొండాపూర్ డివిజనల్ ఇంజినీర్ గరుత్మంతు, కేపీహెచ్‌బీ ఏడీఈ వేంకటేశ్వర్లు, లైన్ ఇన్‌స్పెక్టర్ రవి, లైన్‌మెన్ రమణ, ఆర్టిజన్ వెంకటేష్‌లు పాలొన్నారు. వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి


పీజేఆర్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: ప్రజాపాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తోందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి బస్తీ, కాలనీల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ బస్తీలో ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ కార్పొరేటర్ భానుప్రసాద్, నాయకులు సాంబశివరావు, గోపాల్, లింగం, రవి, శశిధర్, నాగయ్యగౌడ్, కరుణాకర్‌గౌడ్, నరేష్, వాసు, సతీష్‌గౌడ్, నాగమణి, శ్రావణి తదితరులున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుపై హర్షం


కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షుడు ప్రీతంతో చిరుమర్తి రాజు

ఆల్విన్‌కాలనీ: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షుడు ప్రీతంను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు మాదిగ మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినందుకు ఆయన శనివారం శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఎస్సీలను అణచివేసే కుట్ర జరిగిందని కాంగ్రెస్‌లో అన్నివిధాలుగా ఎదిగేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎంపీ స్థానాలు భారీ స్థాయిలో కట్టబెట్టి రాజ్యాంగం ప్రకారం ఎస్సీలకు రావాల్సిన హక్కులను సాధించేందుకు కృషి చేస్తానన్నారు.

మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంపై సమీక్ష


సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు

కూకట్‌పల్లి: మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంపై పరిపాలన విభాగం కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి మధు యాష్కీగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, కో- ఆర్డినేటర్లతో పాటు ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓటమికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చురుగ్గా పనిచేసి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. పార్టీకి కట్టుబడి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పార్టీకి వెన్నుపోటు దారుల పట్ల తగిన చర్యలు ఉంటాయన్నారు. కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ.. కూకట్‌పల్లి నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పనితీరును మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్, హనుమంత్ రెడ్డి, భూపతిరెడ్డి, ముక్తార్, సత్యం శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.

సత్కారం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా బండి రమేష్ నియమితులైన సందర్భంగా టీడీపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు ఉప్పు రాము ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్‌ను శాలువాతో సత్కరించారు. కొప్పిశెట్టి దినేష్, గంట శ్రీనివాస్‌గౌడ్, తూము సంతోష్, గొట్టిముక్కల వెంకట్, రాఘవేందర్, అనిల్, రామారావు, అచ్చిరెడ్డి, సత్యం, టైలర్ చిన్న, పూర్ణ, భూపాల్‌రెడ్డి తదితరులున్నారు.

ఈస్ట్ రహమత్‌నగర్‌లో అగ్ని ప్రమాదం

వెంగళరావునగర్: వెంగళరావునగర్ డివిజన్ ఈస్ట్ రహమత్‌నగర్ గల్లీలో శుక్రవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించిందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ప్రమాదంలో శ్రావణ్‌కుమార్ ఇంటిలోని ఫ్యాన్లు, లైట్లు, ఫ్రిజ్, టీవీ తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయాయి. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ దేదీప్య విజయ్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. ఏడీఈ ప్రేమ్‌ను పిలిపించి నూతనంగా ఆ గృహానికి ఉచితంగా విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. బీఆర్‌ఎస్ సీనియర్ నేతలు విజయ్‌కుమార్, కిట్టు, జహంగీర్, పూజారి బాల్‌రాజ్ పాల్గొన్నారు.

రాష్ట్ర హాకీ అధ్యక్షుడికి ఎమ్మెల్యే అభినందన


కొండ విజయ్‌కుమార్‌ను అభినందించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: తెలంగాణ హాకీ అధ్యక్షుడిగా ఎన్నికైన కొండ విజయ్‌కుమార్‌ను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శనివారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ క్రీడ అయిన హాకీకి శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన కొండ విజయ్‌కుమార్ ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, మన ప్రాంతంలో హాకీ క్రీడాకారులకు గుర్తింపు వచ్చేలా కృషి చేయాలని, నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానన్నారు. గచ్చిబౌలి బాలయోగి స్టేడియం, చందానగర్ పీజేఆర్ స్టేడియంలో హాకీక్రీడకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కొండవిజయ్ ఎమ్మెల్యే గాంధీని కోరారు. చంద్రమోహన్ సాగర్, శివసాగర్ తదితరులున్నారు.

ఉల్లాసంగా యువజన ఉత్సవాలు

కలెక్టరేట్‌లో ప్రారంభించిన డీఆర్‌వో

సాక్షి, మేడ్చల్ జిల్లా: జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా జిల్లాలోని యువతీ యువకులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించారు.ఇందులో ప్రధానంగా జానపద గీతాలు, జానపద నృత్యాలు, కథా రచనలు, పోస్టర్ మేకింగ్,ఫొటోగ్రఫీ అంశాలున్నాయి.పోటీలను డీఆర్‌వో హరిప్రియ ప్రారంభించగా శామీర్‌పేట జెడ్పీటీసీ జ్యోతి వెలిగించారు. జిల్లావ్యాప్తంగా వివిధ విద్యా సంస్థలు, అసోసియేషన్స్ నుంచి దాదాపు 200 మంది యువతీ, యువకులు పాల్గొన్నారు. పోటీల్లో జిల్లాస్థాయి విజేతలను ఎంపిక చేసి, రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నారు. వివిధ అంశాలలో నిర్వహించిన పోటీల్లో విన్నర్స్, రన్నర్స్‌తో కలిపి 30 మంది యువతీ, యువకులు గెలుపొందారు. పోటీల్లో గెలుపొందిన విన్నర్స్, రన్నర్స్‌కు జిల్లా కో–ఆపరేటివ్ ఆఫీసర్ శ్రీనివాసమూర్తి, జిల్లా ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ ఆఫీసర్ వినోద్ కుమారులు సర్టిఫికెట్స్, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి బలరామారావు, శాఖ అధికారులు జానకి రాములు, సిబ్బంది సాయి కుమార్, పీఈటీలు పాల్గొన్నారు.

ఎంబ్రాయిడరీ మెషిన్ల ఎగ్జిబిషన్

గృహిణిలు వ్యాపారంలో అభివృద్ధి సాధించేలా..


ఎగ్జిబిషన్ సేల్‌లో పాల్గొన్న ఎండీ శిరీష మల్లాడి తదితరులు

ఆల్విన్‌కాలనీ: ఏ.ఎస్.రాజునగర్‌లోని ఏటీసీ హోటల్‌లో ఆరోహ షువింగ్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఫౌండర్, ఎండీ డాక్టర్ శిరీష మల్లాడి ఆధ్వర్యంలో శనివారం బ్రదర్ షువింగ్ అండ్ ఎంబ్రాయిడరీ మెషిన్స్ ఎగ్జిబిషన్ సేల్‌ను ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథులుగా టీవీ ఆరిస్టులు, సినీనటులు, మోడల్స్ పాల్గొని ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ.. సాధారణ మహిళగా ఉండిపోకుండా అసాధారణ మహిళగా ఎదగాలనే సదుద్దేశంతో తాము ఈ సంస్థను ఏర్పాటు చేసి తక్కువ ధరలతో ఆపరేట్ చేసేలా ఈ మిషన్లను విక్రయిస్తున్నామన్నారు. ఇంట్లో వ్యాపారం చేసుకునే గృహిణులకు రెండు లక్షల లోపు ఈ మిషన్లను విక్రయిస్తున్నామన్నారు. రాగిణి, ఉష, వాహిని, గాయత్రి, సుమనశ్రీ, వేణు తదితరులున్నారు.

సీఎంఆర్‌ఎఫ్ మంజూరు పత్రం అందజేత

సనత్‌నగర్: గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన వైద్యం చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న నిరుపేద కుటుంబానికి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అండగా నిలిచారు. బాధితుడి వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి ఆర్థిక సహాయం నుంచి మంజూరైన రూ.2 లక్షల మంజూరు పత్రాన్ని శనివారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అమీర్‌పేట డివిజన్ బీజేఆర్‌నగర్‌కు చెందిన నిమ్మ అనిల్ కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ వైద్యుల వద్దకు చికిత్స కోసం వెళ్లారు. అనిల్‌కు పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆపరేషన్ చేయాలని, అందుకు భారీగా ఖర్చు అవుతుందని చెప్పారు. దీంతో అనిల్ కుటుంబ సభ్యులు మాజీ కార్పొరేటర్ శేషుకుమారి సహకారంతో తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి తమ పరిస్థితిని వివరించి వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2 లక్షలు మంజూరు చేయించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎస్.శేషుకుమారి, బీజేఆర్‌కు చెందిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అప్పుల పై ఓయూలో వినూత్న చర్చ

ఉస్మానియా యూనివర్సిటీ: బీఆర్‌ఎస్ పాలనలో ప్రభుత్వం చేసిన రూ.6,71,757 కోట్ల అప్పుల పై ఓయూలో వినూత్నంగా బహిరంగ చర్చ జరిగింది. శనివారం ఆర్ట్స్ కాలేజీ ఎదుట పీహెచ్‌డీ విద్యార్థి, టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చర్చ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ప్రొఫెసర్లు పాల్గొని చర్చించారు. మాజీ సీఎం కేసీఆర్ పదేళ్ల అహంకారపూరిత పాలనలో వైఫల్యాలు, కమీషన్ల కోసం అను ఉత్పాదక రంగాలపై అధిక పెట్టుబడులు పెట్టి తద్వారా ఆర్థిక దోపిడీ అనే అంశాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. వర్సిటీలను పునఃనిర్మించుకొని నాణ్యత ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్యా పరిశోధనలను పెంచి సమాజానికి దేశ ప్రగతికి దోహదపడేలా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం సుస్థిరమైన అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులతో పాటు విద్యార్థి నేతలు మేడ శ్రీనివాస్, బొమ్మర సమ్మయ్య, నెల్లి సత్య, ఉదయ్, సుమన్ పాల్గొన్నారు.

కోవిడ్ చికిత్సకు సర్వం సిద్ధం

- మూడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో 70 పడకలతో ప్రత్యేక వార్డులు
- ఆక్సిజన్ కొరత లేకుండా చర్యలు
- నిర్ధారణ పరీక్షలకు ప్రత్యేక విభాగం
- అప్రమత్తమవుతున్న వైద్యాధికారులు

సాక్షి, మేడ్చల్ జిల్లా: దేశంలో మరోమారు కోవిడ్ కేసులు బయట పడుతుండటంతో వైద్యాధికారులు అప్రమత్తం అవుతున్నారు. గతంలో కోవిడ్ మొదటి, రెండో విడత వ్యాప్తిని దృష్టిలో పెట్టుకుని మల్కాజిగిరి ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో 50 పడకలు, ఘట్‌కేసర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో 10, మేడ్చల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో 10 పడకలతో ప్రత్యేక వార్డులను సిద్ధం చేశారు. అలాగే, 108 బస్తీ దవాఖానాలు, 38 ప్రభుత్వ గ్రామీణ/పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు 126 ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా కోవిడ్‌వైద్య చికిత్సల కోసం ఏర్పాట్లు చేశారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో కరోనా చికిత్స కోసం మొత్తంగా 8,197 పడకలను సిద్ధం చేసినట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథస్వామి తెలిపారు. ఒక్కో పడకకు విధిగా ఆక్సిజన్ సదుపాయం కల్పిస్తున్నారు. ఐసీయూ విభాగంలో 408 వెంటిలేటర్లు అందుబాటులో ఉంచారు.

ఆక్సిజన్ కొరత లేకుండా..

◆ కరోనా తొలి విడతలో తీసుకున్న చర్యలు ఇప్పుడు కూడా అమలు చేయనున్నారు. ఆక్సిజన్ కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆక్సిజన్ సపోర్టు ఉన్న పడకలను 2,541 సిద్ధం చేసినట్లు డీఎంహెచ్‌ఓ తెలిపారు. వార్డుల్లో రోగులకు సేవలందించేందుకు 2,071మంది వైద్యులు, 3,261మంది నర్సులు, 1,374 మంది పారామెడికల్ సిబ్బందితో సహా అంగన్‌వాడీ, ఆశా వర్కర్స్, శానిటేషన్ సిబ్బందిని కేటాయించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేశారు.

నిర్ధారణ పరీక్షలకు..

◆ ప్రభుత్వ ఆస్పత్రిలో కోవిడ్ నిర్ధారణ పరీక్షల నిర్వహణకు ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేశారు. అలాగే, పీపీఈ కిట్లు 33,988, ఎన్–95 మాస్కులు 55,681 అందుబాటులో ఉన్నట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ పేర్కొంటోంది. శ్వాసకోశ సహాయక పరికరాలు కూడా అందుబాటులో ఉంచారు. ఇందులో వెంటిలేటర్లు 407, నెబ్యులైజర్లు 1,134, ఆక్సీమీటర్లు 3,400, ఆక్సిజన్ కాన్సంటిటర్లు 1,129, ఆక్సిజన్ సిలిండర్లు 4,967 అందుబాటులో ఉంచినట్లు వైద్యశాఖ వర్గాలు తెలిపాయి.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు


ప్రగతినగర్‌లోని కిడ్జి స్కూల్‌లో శాంతా క్లాజ వేషధారణలో చిన్నారులు


పంచశీల స్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

మూసాపేట: మూసాపేటలోని ప్రగతినగర్ కిడ్జి స్కూలులో శనివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారి శాంతాక్లాజా వేషధారణలో గిఫ్ట్‌లను తీసుకువచ్చి విద్యార్థులకు అందించింది. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచశీల స్కూలులో..

మూసాపేటలోని పంచశీల స్కూల్‌లో శనివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పాఠశాల చైర్మన్ అనిత, వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మూసాపేట: మూసాపేటలోని పినాకిల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో విద్యార్థులు తమ క్యాంపస్‌లో క్రిస్మస్ కార్నివాల్‌ను ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ.. ప్రతి ఏటా తమ కళాశాలలో విద్యార్థులచే సరికొత్తగా కేక్‌లను తయారు చేయిస్తామన్నారు. కళాశాల డైరెక్టర్ ప్రణీత్, జాయింట్ డైరెక్టర్ సత్య, అధ్యాపకులు ఆదిత్య, వాణి, విద్యార్థులు పాల్గొన్నారు.


పినాకిల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో..


అక్షర ఇంటర్నేషనల్ స్కూల్‌లో..

కూకట్‌పల్లి: శ్రీకృష్ణనగర్‌లోని అక్షర ఇంటర్నేషనల్ విద్యాసంస్థలో శనివారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు శాంటా వేషధారణలో అలరించారు. ప్రిన్సిపల్ హైమ మాట్లాడుతూ విద్యార్థులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

పాస్టర్లకు క్రిస్మస్ కానుకల అందజేత..

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కమ్యూనిటీహాల్‌లో కార్పొరేటర్ సబిహాబేగం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పలు చర్చి పాస్టర్‌ల సమక్షంలో కేక్‌కట్ చేసి వేడుకలను నిర్వహించుకున్నారు. అనంతరం పాస్టర్‌లకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కో– ఆర్డినేటర్ వీరారెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ స్వామి, మల్లికార్జున్, యోగి, రాజు, లక్ష్మి తదితరులున్నారు.

ఆల్విన్‌కాలనీ: క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ శనివారం డివిజన్ పరిధిలోని పాస్టర్లకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆల్విన్‌కాలనీ డివిజన్ ప్రజలంతా కులమతాలకు అతీతంగా అన్ని పండుగలను కలిసిమెలిసి చేసుకోవటం ఆనందించదగ్గ విషయమన్నారు. డివిజన్‌లోని క్రిస్టియన్ సోదర, సోదరీమణులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ గౌరవ అధ్యక్షుడు అనిల్‌రెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, పాస్టర్స్ ఎంఎ. రాజు, ఎంఎం సురేష్‌కుమార్, ఎం. సత్యరాజు, గోపి, ఎమ్. శ్యామ్ జాషువా, సీహెచ్ ఫిలిప్, నాగభూషణం, బిషప్ శామ్యూల్, ఎం. దేవదాస్, ప్రేమ్‌కుమార్, ఉమా జాషువా, జోసెఫ్, సుమన్ తదితరులున్నారు.


అల్లాపూర్ డివిజన్‌లో పాస్టర్లకు క్రిస్మస్ కానుకలను అందజేస్తున్న కార్పొరేటర్ సబిహాబేగం


ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో పాస్టర్లకు నూతన వస్త్రాలను అందజేసిన కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు


కూల్చివేయిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది

ఆల్విన్‌కాలనీ: హైటెన్షన్ రహదారిని కబ్జా చేస్తే ప్రభుత్వ పరంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ కృష్ణయ్య శనివారం హెచ్చరించారు. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న హైటెన్షన్ రహదారిలో అక్రమ నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు చేస్తుండటంతో స్థానికుల ఫిర్యాదు మేరకు జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. గత ప్రభుత్వంలో రహదారుల విస్తరణలో భాగంగా ప్రజా రవాణా సాఫీగా సాగేలా హైటెన్షన్ లైన్‌లో రహదారి నిర్మించి ప్రజలకు మెరుగైన ప్రయాణం సాగించేలా చర్యలు చేపడతామన్నారు. హైటెన్షన్ లైన్లను సైతం వదలకుండా భారీ షెడ్లు ఏర్పాటు చేసి వ్యాపారాలు సాగించటంతో జీహెచ్‌ఎంసీ అధికారులు కూల్చివేశారు. ఏసీబీ సుస్మిత, టీపీఎస్ సోమేష్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి



నిజాంపేట్: కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. శనివారం ప్రగతినగర్‌లో జరిగిన కార్యక్రమంలో వాసుమిత్ర బృందం ఆధ్వర్యంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కొలన్ హన్మంతరెడ్డి, సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిలు కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్పొరేషన్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి తదితరులున్నారు.